# అయిన యింటి పిల్ల

• పెన్మెత్స భీమేశ్వరి •

★

వెంకట్రావు పెద్దలందరూ జమీందార్లు- వాని దేవిడీముందు ఒకప్పుడు ఏనుగులు పహారాయిస్తూ వుండేవి. కాని యిప్పుడు అక్కడే ఒక ముసలిబర్రె బడుగు దేహంతో అల్లాడుతూ యున్నది. అది పాడిగేదైతే కావచ్చు. కాని దాన్నెప్పుడూ పాలుపితికేవాడు బడితబాజా చేస్తూనే వుంటాడు.

ఆ యూరిలోని తటాకాలు దేవాలయలూ మాత్రమే వారి పూర్వుల కీర్తికి చిహ్నాలై నిలిచియున్నాయి. కాని వాటికి పేటికి పూజాపురస్కారాలు జరుగుచూ ఉన్న జాడలు కానరావడం లేదు.

పాపం ఆయన రాబడిఅంతా న్యాయవాదుల క్రింద వ్యయమైపోతుంది. ఇపుడో వెయ్యిరూపాయిలమాత్రం ఏడాదికి పొలాలవల్ల వస్తూవున్నవి. వాని కిద్దఱు పుత్రులు. పెద్దవాడు పాపారావు, రెండోవాడు రంగారావు. జ్యేష్ఠుడు బి. ఏ ప్యాసైనాడు. పరీక్షల పరిశ్రమలో వాని ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. ఆరోగ్యం సరిగా లేకున్నా అతడొక ఆఫీసులో ఉద్యోగిగా చేరాడు.

రంగారావు విశాలమైన ఱొమ్ము కలవాడు. వాని బాహుదండాలు మలిచి తీర్చినట్లు వుంటాయి. ఉదయాన్నే రెండు సేర్ల గేదెపాలు గడగడా వొక్క గుక్కలో త్రాగుతూవుంటాడు.

పాపారావు బలమంతా బి. ఏ యను రెండక్షరాలు పీల్చివేసాయి. వాని కన్నుల్లో వెలుగు లేదు. ముఖంలో కాంతి లేదు. కావున అతడు వైద్యగ్రంథాలను ఆశ్రయించినాడు. ఆయుర్వేదము అవలోడనం చేసినాడు.

ఏ ప్రొద్దుపోయినా వాని గదిలో ఖల్వంలో నృత్యంచేసే పొత్రం ధ్వని కర్ణానందంగా వినిపిస్తూవుంటుంది.

పాపారావు ఆంగ్లవిద్యాధికుడైనా ఆర్యసంప్రదాయాలు కలవాడు. అంచేత ఆ యూరి వారతన్ని ఎక్కువగా గౌరవించేవారు.

అతడు ప్రతిసంవత్సరం ఉగాదికి స్వగ్రామానికి వచ్చేవాడు. ఆ రోజున అతడు తన యూళ్ళో జరిగే ఆటల్లో పాటల్లో పాల్గొనుచుండేవాడు.

సమిష్టి కుటుంబగౌరవం నిలబెట్టడం అతని వ్రతం, నేటి కాలపు స్త్రీలకు గల వ్యష్టికుటుంబ మోహం దేశారిష్టదాయకం అని అతడు సదా అసహ్యించుకొంటూ వుండేవాడు. తఱచుగా అతడా యూరలోని సమష్టి కుటుంబములలో పొడచూపే కలహాల నణచటానికి ప్రయత్నిస్తూ వుండేవాడు.

అత్తమామల యెడనూ అడుపడుచులయెడనూ మఱదులయెడనూ గౌరవభావం కలదయ్యును వాని భార్య హాయిగా స్వేచ్ఛగా కులాసాగా తన కాపురం తాను చక్కపెట్టుకొనుచూ సమష్టి కుటుంబభార నిర్వహణంనుంచి బైటబడగోరుచూ వుండెను. "ఎంత యోర్పూ నేర్పూ వున్నను ఎప్పుడో యొకప్పుడు సమష్టి కుటుంబంలో కలహాలు పొడచూపక మానవు. కావున ఇప్పుడే వేఱుపడి సుఖంగా ప్రశాంతంగా జీవింపవలెనని" యామె యుబలాటపడుచుండెను.

ఆమె తండ్రికూడా వొక పిల్లజమీందారు. వాని కొడుకులు కూతుళ్ళు- ముగ్గురు కూతుళ్ళకి

* ఆనందవాణి


విడువని "అశక్తత"
ప్రకృతియొక్క అపాయ చిహ్నము!
బిడ్డలు అలసటతో లేచుట, దినమంతయు శ్రద్ధ లేక చిరచిర లాడుచుండుట సహజమైనది గాదు. వీరిలో ఏదో లోపించినదని నిస్సందేహముగా సూచించును.
బిడ్డలు ఆటపాటలలో చైతన్యమును విశేషముగా వ్యయపరతురు. దీనిని వారు తిను ఆహారములోని సత్తువనిచ్చు పదార్థములుండి తిరిగి చేకూర్చవలెను.
సరియైన చిల్లర ధర:
రూ.3-6
స్థానిక పన్నులు వేరు.
అయితే యీదినాలలో ఆహారములో సత్తువనిచ్చు పదార్థములు లోటుగానున్నవి. వ్యయపరచినంత చైతన్యమును తిరిగి చేకూర్చక పోవుటచే బిడ్డలు అలసట చెంది శ్రద్ధ, ఓర్పు లేక యుందురు.
డాక్టరు చెప్పునదేమన:
"ఇట్టి పరిస్థితులలో నేను హార్లిక్సు సిఫారసు చేయుదును. స్వచ్ఛమైన తాజా పాలకు తోడు వారికి అదనపు చైతన్యము నొసగు సత్తువనిచ్చు పదార్థములు దీనిలోనున్నవి"
బిడ్డలకు హార్లిక్సు అన్న యిష్టము. దానిని ప్రతిదినము వారికిమ్ము. త్వరలో చైతన్యమును ఉత్సాహమును తిరిగి పొందుదురు.
హార్లిక్సు ఎట్టి ఆహారము:—
గోధుమ, మాల్టెడ్ బార్లి, వీటిలోని సత్తువనిచ్చు పదార్థములు తీసి మీగడగల శుద్ధమైన ఆవుపాలలో కలిపి హార్లిక్సు తయారు చేయబడినది. ఇది దేహాభివృద్ధికి, చైతన్యమును చేకూర్చుటకు కావలసిన ఆహార పదార్థములు తగుమైన సత్తువచేకూర్చు పరిమాణములో కలుపబడిన సంపూర్ణ ఆహారము. ఇది వందకు వంద పుష్టికరమైనది.
H 782
హార్లిక్స్
క్రమతప్పకుండ సేవించిన
మీ చైతన్యమును వృద్ధిపరచును
Copyright: Horlicks Ltd

మహా వైభవంతో పెళ్ళిళ్ళు చేసాడు, దగ్గరున్న డబ్బంతా వ్యయం చేసాడు. ఇంక నాల్గవ కూతురు పెండ్లి కష్టంగా చెయ్యడానికి తలపెట్టినాడు. చూస్తూ పేదవాని కివ్వలేడూ, భాగ్యవంతులకై పరుగెత్తలేడు.

ఒకనాడు ఉగాది వేడుకల చందాకై తనవద్దకు వచ్చిన పాపారావుపై అతని బుద్ధి పాతేంది. తన నాలవ పుత్రికను, వెంకయమ్మారావును అతనికిచ్చి పెండ్లి చేసినాడు.

వెంకయమ్మారావు తలిదండ్రుల చేతుల్లో అల్లారుముద్దుగా పెరిగిన ముద్దరాలు. ఆ ఇంటికి వచ్చింది అంతా క్రొత్తగా వుంది. పెంపుడు లేళ్ళు లేవు. చిలుకలూ పావురాలూ కానరావు. తాను ఇంటికి వచ్చేటప్పుడు తెచ్చుకొన్న పట్టు చెప్పులు తొడుక్కొని విహారించడానికి ఉద్యానవనములు లేవు. సామాన్య గృహం. అయినా ఆమె గుణవంతురాలు కాన కొలదివాళ్ళకే ఆ ఇంటి పనులకు అలవాటు పడిపోయెను.

నాడు రెండుజాముల ప్రొద్దెక్కింది. ఎండ మెండుగా కాస్తూవుంది. వెంకాయమ్మారావు వంటచేసి మగని రాకకై యెదురుచూస్తూ వుంది. అంతలో రంగారావు వచ్చి వదినే యివిగో పిట్టలు. ఈ రెండింటినీ వండిపెట్టండి' అనెను. ఆమె ముక్కలు ముక్కలు చేసికొని ఆ పిట్టలను కోసి కూరవండెను. ఇంతలో వున్న చిట్టెడు నెయ్యి కూరలో పోసి తిరగబోత పెట్టెను. పీటవేసి ఆకు వేసి వంటకాలు వడ్డించి మగనిని భోజనం చేయడానికి రమ్మని పిల్చెను.

రంగారావు పీటపై కూర్చుండి ముందుగా పప్పు కలిపి.

వదినే నెయ్యి.

వెం : బాబూ ! నెయ్యి అయిపోయింది. వున్న నేయి కాస్త పోపుకే చాల్లేదు.

రం : మొన్న నేగా వదినే నేయి తెచ్చింది. అప్పుడే అయిపోయిందా !

వెం : బాబూ! నిన్నటికున్న నెయ్యి చిట్టెడు మాత్రమే. అ కాస్త కూరలో వేసాను.

రం : ఓ వదినెగారూ మీ పుట్టింటి నేతినదులు ప్రవహిస్తూవున్నాయి కాబోలు......

స్త్రీ తిట్లు సహింపగలదు. దెబ్బలకోర్చుకుంటుంది, కాని పుట్టింటివారిని నిందించడం విని సహింపలేదు. కావున వెంటనే ఆమె ముఖం అడ్డంగా త్రిప్పి :

"ఏనుగు చచ్చినా బ్రతికినా వేయిరూపాయిలే. ఈమాత్రం నెయ్యి మా యింట్లో నిత్యం చాకళ్లూ మంగళ్ళూ త్రాగిపోతూవుంటారు" అనెను.

ఆ మాటలకు రంగారావు దండతాడిత భుజంగాల్లాగ మండిపడి కంచం ఎత్తి క్రిందవేసి కొట్టి జాగ్రత్త! "నీ పళ్ళు పీకిస్తాను నాలుక చీల్చిస్తాను తిన్నగా మాట్లాడు" అనెను.

ఆ పలుకులు ములుకులై ఆమె హృదయంలో గ్రుచ్చుకొన్నాయి. ముఖం యెఱ్ఱబారింది, మేను కంపించింది. పెదవులదిరాయి. చెమటలు క్రమ్మాయి. మగనిని చూచి :

"ఇంతకూ నీవు బ్రతికిపోయావు. ఆయన వూర్లో లేకపోయారు, వుంటే నీ బ్రతుకేమయ్యేదో" అనెను.

చదువు రాని యీ మాటెమానిసి కా మాటలు మహా కోపకారణం అయ్యాయి. చీటికి మాటికి తన బోటిని కొట్టుట వాని కలవాటు. కావున పీట యెత్తి వదినెగారిపై విసిరాడు.

"ఎవరి బలం చూచికొని నీవు తందనాలాడుచున్నావో వాని పనికూడా పట్టెదను జాగ్రత్త" అని గద్దించాడు. ఆమె తన మృదుకరాలతో ఆ పీట అడ్డుకొని తలకు దెబ్బతగులకుండా కాపాడుకొంది. కాని వ్రేళ్ళుమాత్రం చిట్లినాయి. అభిమానమూ కోపము హెచ్చడంచేత ఆమె రావాకు వలె కంపిస్తూ గదిలోకి వెళ్ళిపోయెను.

స్త్రీకి మానమూ ప్రాణమూ బలమూ ధనమూ పరువూ ప్రతిష్ఠా సాహసమూ సర్వమూ భర్త. ఆ భర్త ధనమును జూచుకొనియే యామె గర్విస్తూ వుండును. ఆ గర్వము గంగపాలైనప్పుడు ఆమె యెట్లు భరింపగలదు ?

పాపారావు ప్రతిశనివారమూ సాయంసంధ్యవేళకు తన యింటికి వస్తూవుండేవాడు. ఈ తగవు లక్ష్మివారంనాడు జరిగింది. ఈ రెండురోజులూ నుంచీ ఆమె నీళ్ళూ నిప్పులూ లేక నిట్టుపాసం చేస్తూ పతిరాకకై యెదురుచూస్తూవుండెను.

శనివారంవచ్చింది, సాయంసమయమైంది. పడమటిదిక్కున అరుణరాగాలు అలముకొంటూ వున్నాయి.

ఆ సమయంలో పాపారావు యథాప్రకారంగా యింటికి వచ్చి వసారాలో వున్న కుర్చీలో కూర్చున్నాడు. వాని రాక గాంచి యిరుగుపొరుగువారు నలుగురూ అచ్చటికి చేరారు. రాత్రి తొమ్మిదిగంటలుదాకా వారు లోకాభిరామాయణంలో మునిగారు.

వెంకయమ్మారావుకి ఆ కాలవిలంబనం చాలా కష్టంగా వుంది.

భోజనాల వేళైంది. అందరూ లేచివెళ్ళారు. పాపారావు యింట్లోకి వెళ్ళేసమయంచూచి రంగారావుదగ్గరకు వెళ్లి యేకాంతంగా:

“అన్నయ్యా! మా వదినెతో నోరు జారనీయవద్దని చెప్పు. లేనిచో యేదో అనర్థం జరుగుతుంది” అనెను.

వారి తండ్రికూడా దానికి తందానతానయనెను. రంగారావు అంతతో ఆగక ‘అన్నయ్యా! ఆమె యెత్తువారి చేతి బిడ్డయితే యేను గాని మేము తన చాకళ్లూ మంగళ్లూ పాటియైనా కామటు విన్నావా” అన్నాడు.

పాపారావు విచారంతో ‘ఏమి జరిగిందిరా’ అన్నాడు.

రం: ఏమీ లేదన్నయ్యా! మా వదినె ఊరకే రుసరుసలాడుతుంది. దుమదుమలాడుతుంది. రవరవలాడుతుంది. తన పుట్టింటివారితో సరిపోమని నిరసిస్తుంది. ఈసడిస్తుంది” అన్నాడు. ఆ మాటలు విని పాపారావు తల పంకించి ఊంకించి తిన్నగా వెళ్లి భోంచేసి భార్యవద్ద కేగెను. ఆమె మౌనముద్ర వహించి కూర్చుండియుండెను. తమ్ముని మాటలచే పాపారావు మనసు కలకబారివుండెను. అది చూచి ఆమె:

‘ఏమండీ మీ మనస్సు నిర్మలంగా వుందా’ అంది. పాపారావు ‘ఆఁ నిర్మలంగానే వుంది కానీ యేమిటో. ఏదో ఉపద్రవం తెచ్చిపెట్టావటగా కొంపలో?’ అనెను.

ఆ మాట వినగానే ఆమె హృదయం భగ్గుమని మండిపోయింది.

వెం: అప్పుడే యీ మాట చెప్పి యెవడు నిప్పంటించాడు? వాడు నా కంటపడితే వాడి ముఖాన నిప్పులుపోసి తల గొరిగిస్తాను.

పా: విషయం ఏమిటో చెప్పకుండా కోపపడతా వేమిటి?

వెం: ఎందుకులెండి చెప్పడం. నా దురదృష్టంకాకపోతే నాకరిచేసినా కానీ సంపాదింపలేని దద్దమ్మకూడా నన్ను పీటపెట్టి కొట్టగలడా?

పా: నాకేమీ అర్థం అవడంలేదు. వివరంగా చెప్పు-

వెం: చెప్పడానికేముంది. మీ ముద్దులతమ్ముడు మట్టమధ్యాహ్నం రెండుపిట్టల్ని తెచ్చి వండిపెట్టుమన్నాడు. వండాను పెట్టాను. వాయి కలిపాడు. నేయి తెమ్మన్నాడు. ఇంట్లోవున్న నేయి కాస్తా కూర్లో పోశాను. మరి లేదన్నాను. అది విని మండిపడ్డాడు-

‘నీ పుట్టింట నేతికాలువలు పారుతున్నాయి కాబోలే’ అన్నాడు- నాకు కోపం వచ్చింది- నా పుట్టింట చాకళ్లూ మంగళ్ళూ తాగినంత లేదు మీ యింట నేయంతా’ యన్నాను- అది విన్నాడు పీట నెత్తిమీద వేసికొట్టాడు- అప్రయత్నంగా నా చేయి యడ్డుపడింది. లేనిచో యీపాటికి చచ్చి స్వర్గాన్ని వుండేదాన్నే. ఇదిగో చూడండి. వేళ్ళు ఎలా చితికాయో? అంది. ఆ మాటలు పాపారావు హృదయం దహించివేసాయి. ఓ యింతవరకూ ముదిరిందా వ్యవహారం అన్నాడు. వెంకాయమ్మ కన్నీళ్ళు కార్చింది.

నాటి రేయల్లా అతడు నిద్రపోలేదు. ఇటూ అటూ దొర్లుతూ ఉన్నాడు.

తెల్లవారింది. పాపారావు తండ్రిచెంతకు వెళ్ళాడు.

“నాన్నా! యింక నాకీయింట్లో సరిపడదు.”

ఎన్నెన్నో కుటుంబాల్లో పొడచూపిన యిట్టి తగవు లెన్నింటినో దిద్దిన పాపారావు నోటనే యిట్టి మాటలు వెలువడ్డాయి. ఆహా! యితరుల కుపదేశించుట యెంత తేలిక!”

ఆ మాటలు విని తండ్రి కంగారుపడి లేచి ‘ఏమిటినాయనా! ఎందుకు? అబ్బాయీ! రంగారావు నీ తమ్ముడుకాదా. తప్పుంటే యీ దౌడా ఆ దౌడా వాయించు, కానీ......

పా: నాన్నా! వాడు నాకు తమ్ముడూ కాదు గిమ్ముడూ కాదు పూయకో.

త: ఆడదాని మాటలు వినా?

పా: కాదు వాని క్రూరతా అవివేకమూ చూచి-

కొంచెంసేపు యిద్దరూ మౌనముద్ర వహించారు. తండ్రి కుమారునికి చిత్తశాంతి కలిగించాలని యత్నిస్తున్నాడే కాని చిన్నకొడుకు తప్పిదాన్ని మాత్రం వొప్పుకోడు. ఇంతలో అజ్జాడ కనిపెట్టి ఇరుగుపొరుగువారంతలో పనిమీద వచ్చినట్లక్కడికి వచ్చారు. పాపారావు భార్య మాట విని తండ్రితో వేరుపడ్డానికి సిద్ధపడుచున్నాడని అమ్మలక్కలు చంకలు యెగురవేశారు. ఆ తండ్రీ కొడుకుల తగవుల నాలకింప అగోడా యీగోడా చాటుకి రాదొడగారు. ఏవూళ్ళోనైనా వున్నట్టే ఆ వూళ్ళోనూ కొందరు పొరుగు గిట్టనివారున్నారు. వారందరూ వీరిని ద్వేషిస్తూవుండేవారు. తండ్రీ కొడుకులిద్దరూ లోకానుభవం లేని పండితులని యీసడించేవారు. వారందరికీ వీరిని ఎగతాళి చేయుటకు మంచి అదను లభించింది. వొకరి వెనుక వొకరుగా వచ్చినవారి రాకకుగల ఉద్దేశం అనుభవజ్ఞుడైన తండ్రి ఇట్టే కనిపెట్టాడు. దుర్మార్గులైన పొరుల యెకసక్కెమునకు అవకాశం యివ్వరాదని నిశ్చయించుకొన్నాడు. కొడుకుని చూచి "అబ్బాయీ! అయిందేదో అయింది. కుర్రాడు పొరపడ్డాడు. క్షమించు. నేను పరాయివాణ్ణి కాదు. నీ యిచ్ఛవచ్చినట్లు చెయ్యి" అన్నాడు.


కాలేజీలో వాదోపవాదాల్లో తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళనే అలవాటుగల పాపారావు తండ్రి మాటల్లోని అంతరార్థమును గ్రహించలేకపోయాడు.

పా: నాన్నా! యేమైనాసరే నేనీ యింట్లో వుండలేను.

తం: అబ్బాయీ! బుద్ధిమంతులు మూర్ఖుల మాటలు లక్ష్యపెట్టరు. చిన్నవాడు తెలియనివాడు- వాని పొరపాటు క్షమించు.

పా: నాన్నా! వాని దుష్టత్వం నేనింక సహించలేను. ఈ యింట్లో వాడైనా వుండాలి నేనైనా వుండాలి. నాకంటే వాడు మీకు ప్రేమపాత్రుడైతే నాకు సెలవిప్పించండి. నాదారి నే చూచుకొంటాను. నేనే మీవద్ద ఉండాలంటూరా వాణ్ణి పొమ్మని చెప్పండి. ఇదే నా నిర్ణయం.

రంగారావు తలుపుదగ్గర నిలుచుండి అన్నగారి మాటలన్నీ వినుచుండెను. అన్నగారియం తనికి గౌరవం వుంది. అన్నగారి కెదురుగా ఎన్నడు



దేవిగారూ, మీ నవలను చదివాను- చాలా అద్భుతంగా వుందండీ- మనలో మనమాట- అసలు ఎవరిచేతండీ మీరు ఆ నవల వ్రాయించుకున్నారు?

అయ్యా, నా నవలను ప్రశంసించినందుకు మీకు నా ధన్యవాదాలు- కాని మనలో మనమాట- నా నవలను మీరు చదివించుకున్నది ఎవరిచేతనండీ?

---

మంచంమీదనైనా కూర్చుండి యెఱుగడు. పాపారావుకుకూడా తమ్మునిమీద యెంతో వాత్సల్యం వుంది. తమ్ముణ్ణెప్పుడు కొప్పడి యెఱుగడు. విజయనగరాన్నుంచి వచ్చేటప్పుడెల్ల తమ్మునికేదో వింతవస్తువు తెస్తూనేయుండేవాడు. రంగారావు ప్రతిరోజు వ్యాయామంలో త్రిప్పే ముద్గర్లు అన్నగారు తెచ్చినవే.

గత సంవత్సరం విజయదశమినాడు రంగారావు కుస్తీలో జగజెట్టిని కొట్టిననాడు పాపారావు ఆనందం పట్టలేక తమ్ముణ్ణి కౌగిలించుకొన్నాడు. అట్టి ఉదారహృదయుడగు అన్నగారి నోటినుండి యిట్టి హృదయవిదారక వాక్యాలు వెలువడ్డాని కతడు సహించలేకపోయాడు- వెక్కి వెక్కి యేడ్చాడు- పశ్చాత్తప్తు డయ్యాడు.

మొన్నటినుంచి అతడు అన్నగారు యెప్పుడు వస్తారా అతన్ని చూచేది యెట్లా అతడేమంటాడో అని దడదడలాడుతూనే యున్నాడు కాని యతడనుకొన్నదానికంతా వ్యతిరేకంగా అన్న వాకొనడం చూచి నిర్విణ్ణుడైపోయాడు. అతడెంత మూర్ఖుడైనా అన్నగారు వేఱుపడతానన్నమాట అన్యాయమని భావించాడు. తన్ను అన్నగారు చాటుకు పిలిచి కొట్టినా తిట్టినా బాధపడేవాడుకాడు. కాని "నేను వాని ముఖం చూడను, వానితో కలిసి వుండను" అని ఆడిన పోటుమాటలకు సహింపలేకపోయాడు. ఏమీ యనలేక యేడుస్తూ యిం

ట్లోకి పోయాడు- ముఖం కడుక్కున్నాడు- కళ్లు తుడుచుకొన్నాడు. వదినెగారిదగ్గరకు వెళ్ళాడు. పాదాలపై పడ్డాడు. 'వదినే మా అన్నగారు నా ముఖం చూడనన్నారు. నేనింక ఈ యింటిలో యుంటే యేమి లాభం? ఎక్కడికైనా పోతాను- నా మొగం ఆయనకు చూపలేను. నాతప్పు క్షమించండి" అని డగ్గుత్తిక పెట్టికొన్నాడు.

రంగారావు వదినెదగ్గర వినమ్రుడై నిలిచిన సమయాన్నే పాపారావుకూడా అచ్చటికి వచ్చాడు. తమ్ముని చూచాడు- వాడి నీడ తనమీద పడకూడదనునట్లు దూరంగా తొలగిపోయాడు. వెంకయమ్మారావు మఱది చేసిన నేరంమాత్రం తెలియజేసిందే కాని మనస్సులో బాధపడుతూనేయున్నది. కథ యింత అడ్డం తిరుగుతుందనుకోలేదు. ఎందుకింత కోప్పడ్డారోయని భర్తపైకూడా ఆమె కొంచెం విసుక్కుంది. భర్తను జూచి ఆమె 'రంగారావు ఏడుస్తూవున్నాడు' అన్నది.

పా : ఏం చెయ్యను.

వెం : లోపలికి రమ్మనండి. నా నోరు పాడుగాను నేనెక్కడనుండి తెచ్చిపెట్టినానో ఈ పేచీ.

పా : నేను పిలవను.

వెం : తరువాత పశ్చాత్తాపం చెందుతారు- అతనికి చాలా గ్లాని కలిగింది- అతడెక్కడికో పోకుండా చూడండి.

పాపారావు లేవలేదు. రంగారావు మరల "వదినే! యింక నాముఖం అన్నగారు చూడరు. నేను నాముఖం వారికి చూపజాలను" అని వెడలిపోవుచుండెను. వెంకయమ్మారావు తటాలున వెళ్ళి చెయ్యిపట్టుకొని రంగారావు నాపి 'వెళ్ళితివేని నన్ను చంపుకొన్నట్లే?' అని అంది.

రం : అన్నగారి మనస్సు నిర్మలం అయిందని తెలిసిందాకా నేనిం దుండజాలను.

ఆమాటలు వింటూవున్న పాపారావు హృదయం నీరైపోయింది. వెంటనే వెళ్ళి రంగారావును కౌగిలించుకొన్నాడు- ఇద్దరూ వెక్కి వెక్కి యేడ్చారు. ఇంతలో తండ్రి వచ్చాడు సోదరులను చూచాడు- ఆనందించాడు.

ఆవూరి వాడ వాడలలో "ఆయింటి పిల్లలిట్లే కదా వుంటారు- ఎంత విశాలహృదయ వెంకయమ్మారావు" అని శ్లాఘించారు.


కుష్టు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి.

మా ఔషధ రాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, ఆరోగ్యశాస్త్ర పత్రికలు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, తూ. (గోదావరిజిల్లా)

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ ★ వాల్తేరు ★ కటక్ ★ సికిందరాబాదు

గాంధినగరం | R. S. | బక్సిబజార్ | 3560 కింగ్సువే

నెల్లూరు కాపువీధి

ఫజిల్‌నగర్ గోరక్‌పూర్